# ILLEGAL KIDNEY TRANSPLANTATION RACKET BUSTED - 9 HELD

**(Capital Information)**

**Hyderabad,** Jan 25 : Acting on credible information, on 21.01.2025, the Saroornagar Police and the Special Operations Team (SOT), L.B. Nagar Zone, in coordination with the DMHO, Ranga Reddy district, Telangana, busted an illegal kidney transplantation racket being operated by the management of Alakananda Hospital, located in Doctors Colony, Saroor Nagar.

During the inspection, four individuals were found in the Hospital : 1 Ms. Nasreen Banu Eliyash (22 years), a donor, resident of Tamil Nadu. 2. Ms. Firdosh S (40 years), a donor, resident of Tamil Nadu. 3. Mr. B.S. Raja Shekar (68 years), a recipient. 4. Ms. Bhat Prabha alias Krupalatha (40 years), a recipient, N/o. of Karnataka.

The recipients had already undergone kidney transplantation surgeries and were undergoing treatment. During the inquiry, it was revealed that the Hospital was functioning without proper authorization to conduct kidney transplantation surgeries.

Upon questioning Dr. Guntupally Sumanth, the Managing Director of Alakananda Hospital, it was found that Dr. Avinash and his team had been conducting illegal kidney transplantation surgeries at the Hospital for the past seven months. The four individuals were shifted to Gandhi Hospital, Hyderabad, for better medical care.

Subsequently, the Health Department officials sealed the Hospital.

Based on a complaint filed by Dr. M. Geetha, Deputy DMHO, a case was registered at Saroor Nagar Police Station, Rachakonda.

The details of the accused persons: Doctors:1 Dr. Siddamshetty Avinash (Gen. Surgeon)Arrested on 25-01 -20252 Dr.Guntupally Sumanth Managing Director of Alakananda Hospital Arrested on 23-01-2025 and Remanded.3 Dr. Raj Shekhar (Main surgeon) R/o Tamilnadu state (Absconding).4 Dr. Sohib (Main surgeon) N/o Jammu & Kashmir (Absconding).

Organizers: 5 Pavan @ Leon @ Kishore R/oVizag (Absconding) 6 Purna @ Abhishik R/o Vizag (Absconding).7 Laxman, R/oVizag (Absconding)

Mediators: 8 Ponnuswamy Pradeep R/o Karnataka State. Arrested on 25-01-20259 Suraj Mishra, R/o Karnataka State10 Shankar, R/o Taminadu State (Absconding).

Medical Assistants :1 Narsagani Gopi, Occ: Receptionist at Alakananda Hospital (Arrested &Remanded on 23.01.2025).2 Ramavath Ravi R/o Nalgonda district. Arrested on 25-01-20253 Sapavath Ravinder R/o Nalgonda district Arrested on 25-01-20254 Sapavath Harish N/o Nalgonda district. Arrested on 25-01-20255 Podila Sai R/o Nalgonda district.Arrested on 25-01-2025.



Seized Property:-TATA Punch Car Br.No. AP-40-CV-6300.Net Cash Rs.5,00,000/- Mobile phones-10Operation surgical material kit.

Dr. Avinash completed his MBBS in China and pursued a Diploma in Surgery in Pune, Maharashtra. He later worked in a hospital at Pune. In 2022, he and his partners took over Janani Hospital, located on Madhannapet Road, Saidabad. Due to financial difficulties, he was unable to manage the hospital and considered selling it. During this time, a person named Laxman, a resident of Vizag, approached him and proposed conducting illegal kidney transplantations (KTP) at the hospital. Laxman assured Dr. Avinash that he would be paid ₹2.5 lakh per surgery and that he would handle the arrangements for doctors, assistants, donors, and recipients. Dr. Avinash was only required to provide the operation theater and post-operative care.

Agreeing to the proposal, Dr. Avinash facilitated the surgeries at Janani Hospital. From April 2023 to June 2024, illegal kidney transplantations were conducted, with Dr. Avinash receiving ₹2.5 lakh for each surgery. He later discovered that a man named Pavan alias Leon, a resident of Vizag and the main organizer, along with his assistant Purna alias Abhishik from Vizag, managed the operations. They brought in the main surgeons, including Dr. Raja Shekhar Perumal from Tamil Nadu and Dr. Sohib from Jammu & Kashmir, as well as operating theater assistants Shankar (Tamil Nadu), Pradeep, and Suraj (Karnataka). These individuals also arranged for donors and recipients.





Before each surgery, Purna alias Abhishik would collect blood samples from the donors and recipients. If their blood group and Human Leukocyte Antigen (HLA) matched, the KTP process would begin. They collected ₹55–60 lakh from each recipient, out of which ₹5 lakh was given to the donor, ₹2.5 lakh to Dr. Avinash, ₹10 lakh to the lead surgeon, around ₹30,000 to the five operating theater assistants, and the remainder was taken by the organizers and mediators. Due to administrative issues, Dr. Avinash closed Janani Hospital in June 2024.

In July 2024, Dr. Avinash approached Dr. Sumanth, the Managing Director of Alakananda Hospital, who had completed his medical studies in Kyrgyzstan. Dr. Sumanth agreed to provide the operation theater for the illegal KTP surgeries, receiving ₹1.5 lakh per surgery, while Dr. Avinash received ₹1 lakh. They conducted about (20) KTP surgeries at Alakananda Hospital in December 2024.

Some team of doctors had made large illegal kidney transplant (KTP) surgeries were conducted at Alakananda Hospital, Janani Hospital, Aruna Hospital and other Hospitals in Hyderabad and various places in India.

In connection with this case, the accused A-2: Dr. Guntupally Sumanth (Managing Director of Alakananda Hospital) and A-8: Narasani Gopi (Receptionist and Assistant to Dr. Avinash) were arrested on 23.01.2025. They were produced before the Hon'ble court and remanded to judicial custody.

On 25.01.2025, the following accused were arrested:A-1: Siddamshetty Avinash, A-6: Ponnuswamy Pradeep, A-7: Ramavath Ravi, A-11: Sapavath Ravinder, A-12: Sapavath Harish, A-13: Podila Sai, A-14: Suraj Mishra. A total of seven accused are being produced before the Hon'ble court.

The above arrests were made under the direct supervision of G. Sudheer Babu, IPS., Commissioner of Police, Rachakonda and the under guidance of Ch. Praveen Kumar, IPS., DCP, LB Nagar Zone, by K. Muralidhar, DCP, SOT, LB Nagar-Maheshwaram Zone, B. Koteshwara Rao, Addl.DCP, LB-Nagar Zone, MD. Shakir Hussain, Addl.DCP SOT LB Nagar A. Krishnaiah, ACP, LB Nagar Division.

The good work done by V. Saidi Reddy, Inspector of Police, B. Kishan SIP, K. Mahendher SIP, S. Lakshaman SIP and team, Bhaksar Reddy, Mir Mudasir Ali and K. Prathap Reddy, Inspectors, Govind SIP, of SOT LB Nagar Zone, S and team. They were appreciated by CP Sir and they may be rewarded suitably.

# Kidney racket thriving since 2023

## Police arrest nine; over 20 kidneys had been illegally bought, transplanted

**PRIYA RATHNAM I DC**
HYDERABAD, JAN. 25

In a major revelation, police said on Saturday that one of the doctors at Alakananda hospital, Saroornagar, who was arrested for illegal kidney transplants, had been performing similar surgeries since 2023. Over 20 kidneys had been illegally bought and transplanted.

Police have arrested nine persons, including the hospital's managing director Dr Guntupally Sumanth and general surgeon Dr Siddamshetty Avinash. However, two key organisers, Pavan alias Leon and Laxman, are still on the run.

Rachakonda police commissioner G. Sudheer Babu said that Dr. Avinash, who has been running the racket for seven months, has confessed to the dastardly crime. He ran Janani hospital in Saidabad and Aruna hospital in Kukatpally.

When he was planning to sell one of them due to financial constraints, he was approached by one Laxman from Visakhapatnam in 2022. Laxman offered Dr. Avinash ₹2.5 lakh per illegal kidney transplantation if he allowed his hospital premises for the purpose. Laxman handled the logistics of the surgeries, including sourcing donors, organising medical staff, and finding recipients.



Rachakonda police commisioner Sudheer Babu addressing media about the kidney racket on Saturday.

From April 2023 to June 2024, the illegal transplant surgeries were carried out at Janani hospital. Pavan, another organiser, assisted in sourcing the doctors and medical staff, including Dr. Raj Shekhar, the lead surgeon from Tamil Nadu, and Dr. Sohib from Jammu and Kashmir.

These medical professionals were paid ₹10 lakh for each surgery. Additionally, each of the five operating theatre assistants received approximately ₹30,000 per surgery, police said.

Sudheer Babu added, "The recipients paid ₹55 lakh to ₹60 lakh for the illegal transplant procedures, out of which ₹15 lakh was given to the donor. Pavan and Laxman pocketed the bulk of the amount."

Last June, Dr. Avinash closed Janani hospital due to administrative issues and then approached Dr. Sumanth, managing director of Alakananda hospital, to continue the illegal operations.

Dr. Sumanth allegedly agreed to allow the use of his hospital's operating theatre for ₹1.5 lakh per surgery, while Dr. Avinash received ₹one lakh. They conducted approximately 20 illegal kidney transplants at Alakananda hospital since last December, Sudheer Babu said.

The arrested persons were presented before the court and remanded to judicial custody.

The others who have been arrested include assistants Ramavath Ravi, Sapavath Ravinder, Sapavath Harish and Podila Sai and one Ponnu Swamy from Karnataka, who also reportedly played a key role in procuring contacts of the recipients.

## NO RECORDS OF SOME DONORS AND RECIPIENTS AT ALAKANANDA HOSPITAL

**DC CORRESPONDENT**
HYDERABAD, JAN. 25

Police personnel, who made a deep search of documents at Alakananda hospital, found that there were no documents or reports in the name of two donors and two recipients.

Rachakonda police commissioner G. Sudheer Babu said, "Acting on credible information, and in coordination with the Rangareddy district medical and health officer (DMHO), police raided the hospital and found that four individuals were involved in the illegal transplantation racket."

Among them were two donors, Nasreen Banu Eliyash, 22 and Firdosh S., 40, and two recipients, B.S. Raja Shekhar, 68, and Bhat Prabha alias Krupalatha, 40.

"Investigations revealed that the hospital was operating without authorisation to carry out kidney transplant surgeries," the official said.

Based on a complaint filed by Dr M. Geetha, deputy DMHO, a case was registered at the Saroornagar police station.

# Kidney racket: 9 persons arrested

## Accused include general surgeons, OT assistants, hosp admin

CITY BUREAU
HYDERABAD

The Rachakonda Police on Saturday announced the arrest of nine suspects in the illegal kidney transplantation racket, which was operated by Alakananda Hospital in Saroornagar.

The arrested persons are Dr Siddamshetty Avinash, general surgeon; Dr Guntupally Sumanth, managing director of Alakananda Hospital; Ponnuswamy Pradeep and Suraj Mishra, mediators; and Narsagani Gopi, Ramavath Ravi, Sapavath Ravinder, Sapavath Harish and Podila Sai.

Police said Dr Avinash completed his MBBS in China and pursued a Diploma in Surgery in Pune, Maharashtra. In 2022, he and his partners took over Janani Hospital in Madannapet. Due to financial difficulties, he considered selling the hospital when a resident of Visakhapatnam, Laxman, approached him and proposed illegal kidney transplantations at the hospital. "Dr Avinash was assured of Rs 2.5 lakh per surgery for providing the operation theatre and post-operative care," G Sudheer Babu, Rachakonda Police Commissioner, said.

Agreeing to the proposal, Avinash facilitated surgeries at Janani Hospital. He later discovered that two others from Visakhapatnam, Pavan alias Leon and Purna alias Abhishek managed the operations. They brought in the surgeons, including Dr Raja Shekhar Perumal from Tamil Nadu and Dr Sohib from Jammu and Kashmir, as well as operating theatre assistants Shankar (Tamil Nadu), Pradeep and Suraj (Karnataka).

They collected Rs 55 lakh to Rs 60 lakh from each organ recipient, of which Rs 5 lakh was given to the donor, Rs 2.5 lakh to Dr Avinash, Rs 10 lakh to the lead surgeon and around Rs 30,000 to the five operating theatre assistants.

Due to administrative issues, Dr Avinash had to shut Janani Hospital in June 2024, after which he approached Dr Sumanth, managing director of Alakananda Hospital, who completed his medical studies in Kyrgyzstan. Dr Sumanth agreed to provide the operation theatre for the illegal kidney transplant surgeries, receiving Rs 1.5 lakh per surgery, while Dr Avinash received Rs 1 lakh. They conducted about 20 surgeries at Alakananda Hospital in December 2024.

# 9 ARRESTED IN KIDNEY TRANSPLANT RACKET CASE

HANS NEWS SERVICE

HYDERABAD: RACHAKONDA police arrested 9 accused in the illegal kidney transplantation racket case. Acting on credible information, the Saroornagar Police and the Special Operations Team (SOT), LB Nagar Zone, in coordination with the DMHO, Ranga Reddy district, busted an illegal kidney transplantation racket being operated by the management of Alakananda Hospital, located in Doctors Colony, Saroor Nagar. During the inspection, four individuals were found in the Hospital - Nasreen Banu Eliyash (22 years), a donor, resident of Tamil Nadu, Firdosh S (40 years), a donor, resident of Tamil Nadu, B.S. Raja Shekar (68 years) and Bhat Prabha alias Krupalatha (40 years), a recipient, native of Karnataka. The recipients had already undergone kidney transplantation surgeries and were undergoing treatment. During the inquiry, it was revealed that the hospital was functioning without proper authorisation to conduct kidney transplantation.

# 90 వరకు కిడ్నీ అక్రమ మార్పిళ్లు

- విశాఖ వాసి కనుసన్నల్లో 2023 నుంచి దందా
- జనని, అలకనందతోపాటు ఇతర ఆసుపత్రుల్లో ఆపరేషన్లు
- దాతలు, గ్రహీతలు, వైద్యులంతా ఇతర రాష్ట్రాల వారే
- తొమ్మిది మంది అరెస్టు... రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు

ఈనాడు, హైదరాబాద్: సరూర్‌నగర్ అలకనంద ఆసుపత్రి కిడ్నీ రాకెట్ కేసులో సంచలన విషయాలు వెల్లడవుతున్నాయి. ఈ కేసులో ఎల్బీనగర్ ఎస్‌వోటీ, సరూర్‌నగర్ పోలీసులు ఇప్పటివరకు తొమ్మిది మందిని అరెస్టు చేశారు. ఒక కారు, రూ.5 లక్షల నగదు, పది ఫోన్లు, శస్త్రచికిత్సల సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాలో కీలకంగా వ్యవహరించిన ఇద్దరు వైద్యులు, నలుగురు మధ్యవర్తులు పరారీలో ఉన్నారు. నిరుపేదల ఆర్థిక అవసరాలను లక్ష్యంగా చేసుకుని 2023 నుంచి వీరంతా కలిసి దాదాపు 90 కిడ్నీమార్పిడి ఆపరేషన్లు చేయించినట్లు దర్యాప్తులో తేల్చారు. కిడ్నీదాతలు, గ్రహీతలతోపాటు వైద్యులు, సహాయకులను ఇతర రాష్ట్రాల నుంచి తీసుకొస్తున్న ఈ ముఠా ఒక్కో ఆపరేషన్‌కు రూ.అర కోటికిపైగా తీసుకున్నట్లు గుర్తించారు. ఎస్‌వోటీ డీసీపీ మురళీధర్, అదనపు డీసీపీ షాకిర్‌హుస్సేన్, ఇన్‌స్పెక్టర్ భాస్కర్‌రెడ్డి, ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్‌కుమార్, అదనపు డీసీపీ కోటేశ్వరరావు తదితరులతో కలిసి రాచకొండ కమిషనర్ జి.సుధీర్‌బాబు శనివారం హైదరాబాద్‌లో కేసు వివరాలను వెల్లడించారు.





స్వాధీనం చేసుకున్న నగదు, ఫోన్లు, ఇతర సామగ్రిని చూపిస్తున్న కమిషనర్ సుధీర్‌బాబు, ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్, ఎస్‌వోటీ డీసీపీ మురళీధర్, సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి ★ అరెస్టయిన నిందితులు

### ఆసుపత్రిని నిర్వహించలేక అడ్డదారులు

హైదరాబాద్‌కు చెందిన వైద్యుడు సిద్ధంశెట్టి అవినాశ్ చైనాలో ఎంబీబీఎస్ చేశారు. పుణెలో డిప్లొమా ఇన్ సర్జరీ చదివి అక్కడే ఒక ఆసుపత్రిలో పనిచేశారు. పెద్దగా ప్రాక్టీస్ లేకపోవడంతో హైదరాబాద్‌కు మకాం మార్చి కొందరితో కలిసి సైదాబాద్‌లోని జనని ఆసుపత్రి నిర్వహణ బాధ్యతలు తీసుకున్నాడు. లాభాలు రాకపోవడంతో దాన్ని విక్రయించేందుకు సిద్ధమైన సమయంలో ఏపీలోని విశాఖకు చెందిన లక్ష్మణ్ పరిచయమయ్యాడు. కిడ్నీమార్పిళ్లకు సహకరిస్తే... ఒక్కో ఆపరేషన్‌కు రూ.2.5 లక్షలు ఇస్తామని, దాతలు, గ్రహీతలను, వైద్య బృందాన్ని తామే తీసుకొస్తామని ప్రతిపాదించగా అవినాశ్ అంగీకరించాడు. ఇలా జనని ఆసుపత్రిలో 2023 ఏప్రిల్ నుంచి 2024 జూన్ వరకు 40-50 వరకు కిడ్నీమార్పిళ్లు జరిగినట్లు సమాచారం. ఈ క్రమంలోనే కిడ్నీల దందాలో ఆరితేరిన విశాఖకు చెందిన పవన్ అలియాస్ లియోన్, అతడి సహాయకుడు పూర్ణ అభియాస్ అభిషేక్ పరిచయమయ్యారు. వీరు ఆపరేషన్లు చేసేందుకు వైద్యులు రాజశేఖర్ పెరుమాళ్(తమిళనాడు), సాహిల్ (జమ్మూకశ్మీర్), థియేటర్ సహాయకులు శంకర్(తమిళనాడు), ప్రదీప్, సూరజ్(కర్ణాటక)లను పంపించేవారు.

### త్వరలో మరిన్ని అరెస్టులు

అలకనంద, రంగారెడ్డి జిల్లాలోని అరుణ ఆసుపత్రితోపాటు నగరంలోని వివిధ ఆసుపత్రుల్లో 90 వరకు ఆపరేషన్లు జరిగినట్లు పోలీసులు అంచనాకొచ్చారు. విశాఖకు చెందిన పవన్ కనుసన్నల్లో దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లోనూ ఆపరేషన్లు చేసినట్లు తేలింది. అతను దొరికితే కొత్త లింకులు బయటపడతాయని, మరిన్ని అరెస్టులు జరుగుతాయని రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు వెల్లడించారు.

## ఒక్కో చికిత్సకు రూ.55 లక్షలకుపైనే వసూలు

పవన్ ముఠా ఒక్కో ఆపరేషన్‌కు కిడ్నీ గ్రహీతల నుంచి రూ.55 లక్షలకుపైగా వసూలు చేసేది. అందులో దాతకు రూ.5 లక్షలు, అవినాశ్‌కు రూ.2.5 లక్షలు, ఆపరేషన్ చేసిన వైద్యులకు రూ.10 లక్షలు, థియేటర్ సహాయకులు ఐదుగురికి రూ.30 వేల చొప్పున ఇచ్చేవారు. మిగతా సొమ్మును పవన్, ఇతర మధ్యవర్తులు తీసుకునేవారు. రోడ్డు విస్తరణ జరుగుతుండటం, పాలనా సమస్యలతో అవినాశ్ జనని ఆసుపత్రిని 2024 జూన్‌లో మూసేశాడు. నెలరోజుల తర్వాత సరూర్‌నగర్ డాక్టర్స్ కాలనీలోని అలకనంద ఆసుపత్రి ఎండీ డాక్టర్ గుంటుపల్లి సుమంత్‌ను కలిశాడు. ఆసుపత్రిలో కిడ్నీమార్పిడి ఆపరేషన్లకు ఒప్పించాడు. ఒక్కో శస్త్రచికిత్సకు పవన్ గ్యాంగ్ ఇచ్చే రూ.2.5 లక్షల నుంచి అవినాశ్ రూ.లక్ష, సుమంత్ రూ.1.5 లక్షల చొప్పున తీసుకునేవారు. ఇక్కడ గతేడాది డిసెంబరులోనే దాదాపు 20కిపైగా కిడ్నీమార్పిళ్లు జరిగినట్లు తెలిసింది. ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్యకు గుర్తుతెలియని వ్యక్తి నుంచి సమాచారం అందడంతో... తనిఖీలకు వెళ్లినప్పుడు తమిళనాడుకు చెందిన కిడ్నీదాతలు నస్రీన్ బాను(22), ఫిర్దోష్(40), కర్ణాటకకు చెందిన గ్రహీతలు న్యాయవాది బీఎస్ రాజశేఖర్(68), నర్సు ప్రభాభట్ అలియాస్ కృపలత(40)ను గుర్తించారు. వైద్యారోగ్య శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు సరూర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. అదేరోజు డాక్టర్ సుమంత్, అలకనంద ఆసుపత్రి రిసెప్షనిస్టు నర్సగాని గోపీని అదుపులోకి తీసుకున్నారు. వీరిచ్చిన సమాచారంతో అవినాశ్, కర్ణాటకకు చెందిన పొన్నుస్వామి ప్రదీప్, సూరజ్ మిశ్ర, నల్గొండ జిల్లాకు చెందిన పారామెడికల్ సిబ్బంది రమావత్ రవి, సపావత్ రవీందర్, సపావత్ హరీశ్, పొదిల సాయిలను అరెస్టు చేశారు. కిడ్నీ దాతలను ప్రదీప్ తీసుకొస్తున్నట్లు గుర్తించారు.

# కిడ్నీ రాకెట్‌ గుట్టురట్టు

## ముఠాగా హైదరాబాద్‌ ఆసుపత్రులు, వైజాగ్‌ దళారులు

- తమిళనాడు, కశ్మీర్‌ నుంచి సర్జన్లను రప్పించి కిడ్నీ మార్పిడులు
- గ్రహీత నుంచి ఒక్కో కిడ్నీకి రూ.60 లక్షల చొప్పున వసూలు
- జనని, అరుణ, అలకానంద ఆసుపత్రుల్లో శస్త్ర చికిత్సలు
- రాచకొండ కమిషనర్‌ జీ సుధీర్‌ బాబు వెల్లడి

సాక్షి, హైదరాబాద్‌: హైదరాబాద్‌లో సంచలనం సృష్టించిన కిడ్నీ రాకెట్‌ మూలాలను రాచకొండ పోలీసులు ఛేదించారు. సరూర్‌నగర్‌లోని అలకనంద, మాదన్నపేటలోని జనని, అరుణ ఆసుపత్రులలో అక్రమంగా కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు చేయిస్తున్న ముఠా గుట్టును రట్టు చేశారు. ఒక్కో కిడ్నీ మార్పిడికి రూ.60 లక్షల చొప్పున గ్రహీత నుంచి వసూలు చేస్తున్న ఈ గ్యాంగ్‌.. గత రెండేళ్లలో నగరంలో 50కి పైగా కిడ్నీ మార్పిడులు చేయించినట్లు దర్యాప్తులో తేలింది. ఈ ముఠాలోని 9 మందిని అరెస్టు చేయగా.. మరో ఆరుగురు పరారీలో ఉన్నారు. కేసు వివరాలను రాచకొండ పోలీస్‌ కమిషనర్‌ జీ సుధీర్‌ బాబు శనివారం మీడియాకు వెల్లడించారు.



కేసు వివరాలను మీడియాకు వెల్లడిస్తున్న రాచకొండ పోలీస్‌ కమిషనర్‌ సుధీర్‌ బాబు

### ఆర్థిక కష్టాలతో పక్కదారి

హైదరాబాద్‌కు చెందిన డాక్టర్‌ సిద్ధంశెట్టి అవినాశ్‌ 2022లో సైదాబాద్‌లోని మాదన్నపేట రోడ్‌లో ఉన్న జనని, అరుణ ఆసుపత్రులను కొనుగోలు చేసి కొంతకాలం నడిపించాడు. తర్వాత ఆర్థిక ఇబ్బందుల కారణంగా విక్రయించాలని భావించాడు. ఆ సమయంలో విశాఖపట్నంకు చెందిన లక్ష్మణ్‌ అనే వ్యక్తి అవినాశ్‌ను సంప్రదించి, ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహించాలని సూచించాడు. ఒక్కో కిడ్నీ మార్పిడికి రూ.2.5 లక్షలు చెల్లిస్తానని ఒప్పందం చేసుకున్నాడు. ఆ ప్రతిపాదనకు అంగీకరించిన అవినాశ్‌ జనని, అరుణ ఆసుపత్రుల్లో ఏప్రిల్‌ 2023 నుంచి 2024 జూన్‌ వరకు అక్రమ కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. ఈ దందాలో వైజాగ్‌కు చెందిన పవన్‌ అలియాస్‌ లియోన్‌, పూర్ణ అలియాస్‌ అభిషేక్‌లు కీలక పాత్ర పోషించారు. వీరు తమిళనాడుకు చెందిన డాక్టర్‌ రాజశేఖర్‌ పెరుమాల్‌, జమ్మూకశ్మీర్‌కు చెందిన డాక్టర్‌ సోహిబ్‌తోపాటు నల్లగొండకు చెందిన మెడికల్‌ అసిస్టెంట్లు రమావత్‌ రవి, సపావత్‌ రవీందర్‌, సపావత్‌ హరీశ్‌, పొదిల సాయి, తమిళనాడుకు చెందిన ఆపరేషన్‌ థియేటర్‌ అసిస్టెంట్లు శంకర్‌, ప్రదీప్‌, కర్ణాటకకు చెందిన సూరజ్‌లను కలుపుకొని ముఠాగా ఏర్పడ్డారు.

### ఒక్కో కిడ్నీ రూ.60 లక్షలు..

ఈ ముఠా ఒక్కో కిడ్నీకి రూ.60 లక్షల చొప్పున గ్రహీత నుంచి వసూలు చేసేది. ఇందులో కిడ్నీ దాతకు రూ.5 లక్షలు, అవినాశ్‌కు రూ.2.5 లక్షలు, ప్రధాన సర్జన్‌కు రూ.10 లక్షలు, ఆపరేషన్‌ థియేటర్‌ అసిస్టెంట్లకు రూ.30 వేల చొప్పున ముట్టజెప్పేవారు. మిగిలిన రూ.42 లక్షలను లక్ష్మణ్‌, పవన్‌, పూర్ణ, అభిషేక్‌లు పంచుకునేవారు. శస్త్ర చికిత్స చేసే సర్జన్‌ను తమిళనాడు, జమ్మూకశ్మీర్‌ నుంచి హైదరాబాద్‌కు విమానంలో తీసుకొచ్చి, స్టార్‌ హోటల్‌లో బస ఏర్పాటు చేసేవారు.

### అలకానందకు ఆపరేషన్ల మార్పు

జనని, అరుణ ఆసుపత్రుల్లో కిడ్నీ మార్పిడి దందాకు బ్రేక్‌ ఇద్దామని భావించిన డాక్టర్‌ అవినాశ్‌.. గతేడాది జూలైలో సరూర్‌నగర్‌లోని అలకానంద ఆసుపత్రి ఎండీ డాక్టర్‌ గుంటుపల్లి సుమంత్‌ను సంప్రదించి, దందా గురించి తెలిపాడు. అతడు అంగీకరించటంతో అలకానందలో గతేడాది డిసెంబర్‌ నుంచి దాదాపు 20 అక్రమ కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. ప్రతీ సర్జరీకి సుమంత్‌కు రూ.1.5 లక్షలు కమీషన్‌గా అందేవి. విశ్వసనీయ సమాచారం అందడంతో ఈ నెల 21న రంగారెడ్డి జిల్లా వైద్యాధికారులతో కలిసి పోలీసులు అలకానంద ఆసుపత్రిపై దాడిచేసి దందా గుట్టును రట్టు చేశారు. తమిళనాడుకు చెందిన కిడ్నీ దాతలు నస్రీన్‌ బాను అలియాస్‌, ఫిర్దోష్‌, కర్ణాటకకు చెందిన గ్రహీతలు బీఎస్‌ రాజశేఖర్‌, భట్‌ ప్రభలను అదుపులోకి తీసుకున్నారు. ఈ నెల 23న డాక్టర్‌ సుమంత్‌, రిసెప్షనిస్ట్‌ నర్సాగాని గోపిలను అరెస్టు చేశారు. తాజాగా డాక్టర్‌ అవినాశ్‌, ప్రదీప్‌, రవి, రవీందర్‌, హరీశ్‌, సాయి, సూరజ్‌ మిశ్రాలను అదుపులోకి తీసుకున్నారు. సర్జన్లు డాక్టర్‌ రాజశేఖర్‌, డాక్టర్‌ సోహిబ్‌, దళారులు పవన్‌, పూర్ణ, లక్ష్మణ్‌లు పరారీలో ఉన్నారు.

### జీవన్‌దాన్‌ దాతల జాబితా లీక్‌

అవయవదానానికి సంబంధించిన సేవలు నిర్వహిస్తున్న జీవన్‌దాన్‌ సంస్థ డేటా లీక్‌ కావటమే కిడ్నీ దందాకు కారణమని పోలీసుల విచారణలో తేలింది. పవన్‌, లక్ష్మణ్‌లు దాతలు, గ్రహీతల వివరాలను అక్రమ మార్గంలో సేకరించి ఈ దందా నిర్వహించినట్లు గుర్తించారు. వారు దొరికితే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. గతంలో ఈ ముఠా శ్రీలంకలో కూడా కిడ్నీ మార్పిడి దందా చేసిందని అనుమానిస్తున్నారు.

# తొమ్మిదిమంది కిడ్నీ మార్పిడి ముఠా అరెస్టు

- పరారీలో మరో ఆరుగురు నిందితులు
- 'అలకనంద'లో 20 కిడ్నీ మార్పిడి చికిత్సలు జరిగినట్లు నిర్ధారణ



మన తెలంగాణ/ఎల్బీనగర్: కిడ్నీ రాకెట్ వ్యవహారంలో తొమ్మిది మందిని అరెస్ట్ చేశామని రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు తెలిపారు. ఈ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ అక్రమ వ్యాపారాన్ని నడిపిస్తున్న ముఠాలో మొత్తం తొమ్మిది మందిని అరెస్టు చేయగా, మరో ఆరుగురి పరారీలో ఉన్నారు. అలకనంద ఆసుపత్రిలో 20 కిడ్నీ మార్పిడి చికిత్సలు జరిగాయని పోలీసుల దర్యాప్తులో తేలింది. ఎల్బీనగర్ రాచకొండ క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కమిషనర్ సుధీర్‌బాబు కిడ్నీ రాకెట్ ముఠా వివరాలు వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన అవినాష్ చైనాలో ఎంబిబిఎస్ పూర్తి చేసి, డిప్లొమా ఇన్ సర్జరీ కోర్సు పూర్తి చేశాడు. నగరంలోని మాదన్నపేట్‌లో కొంతమంది భాగస్వాములతో కలిసి జననీ అరుణ అనే ప్రైవేటు ఆసుపత్రిని నడిపిస్తున్నారు. అయితే, ఆర్థికంగా నష్టాలు రావడంతో సమస్యలు ఎదురవ్వడంతో ఆసుపత్రిని అమ్మేందుకు నిర్ణయించుకున్నాడు. అదే సమయంలో విశాఖ పట్నంనకు చెందిన లక్ష్మణ్ అనే వ్యక్తి అవినాష్‌కు పరిచయమయ్యాడు. దీంతో లక్ష్మణ్ కిడ్నీ మార్పిడి దందా గురించి అవినాష్‌కు తెలిపాడు. కిడ్నీ మార్పిడి కోసం ఆపరేషన్ థియేటర్ ఇస్తే, మార్పిడికి రూ.2.50 లక్షలు ఇస్తానని ఒప్పించాడు. ఇందుకు అవినాష్ ఒప్పుకున్నాడు. 2023 ఏప్రిల్ నుంచి 2024 జూన్ వరకు జనని ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి చికిత్సల కోసం రోగులను ఇచ్చి డబ్బులు తీసుకుంటున్నాడు. కిడ్నీ మార్పిడిలో లక్ష్మణ్‌తో పాటు ప్రధాన సూత్రధారి పవన్ అలియాస్ లియోస్ కీలక పాత్ర పోషించారు. పవన్ తన అనుచరులైన పూర్ణతో కలిసి కిడ్నీ మార్పిడికి సంబంధించిన వైద్య చికిత్సలు చేసే తమిళనాడుకు చెందిన డాక్టర్ శేఖర్ పెరుమాల్, జమ్ముకాశ్మీర్‌కు చెందిన డాక్టర్ షోయబ్, తమిళనాడు, కర్నాటకకు చెందిన ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్‌లు శంకర్, సూరజ్, ప్రదీప్‌తో కలిసి ముఠాగా ఏర్పాడ్డారు. ఈ ముఠా సభ్యులు కిడ్నీ డోనర్లతో పాటు కిడ్నీ అవసరం ఉన్నవారందర్నీ దగ్గరకు చేరుస్తారు. ఒక కిడ్నీ కోసం రూ.55 లక్షలు నుంచి 60 లక్షలను రూపాయలు వసూలు చేస్తూ అక్రమంగా కిడ్నీలను మారుస్తున్నారు.

## జూలై 2024 నుంచి అలకనంద ఆసుపత్రి..

2024 జూన్‌లో అవినాష్ జనని ఆసుపత్రి మూసివేసిన అనంతరం సరూర్‌నగర్ డాక్టర్స్ కాలనీలో అలకనంద ఆసుపత్రి నిర్వహిస్తున్న సుమంత్‌ను కలిశాడు. కిడ్నీ మార్పిడికి ఆపరేషన్ థియేటర్‌ను అద్దెకు వస్తే రూ.1.60 ఇస్తానని, తనకు లక్ష రూపాయలు మిగులుతుందని చెప్పి ఒప్పందం కుదుర్చుకున్నారు. సుమంత్ ప్రతిపాదన ఒప్పుకోవడంతో అలకనంద హాస్పిటల్‌లో జూలై నుంచి ఇప్పటివరకు 20 కిడ్నీ మార్పిడి చికిత్సలు జరిగాయి. ఈ కిడ్నీ మార్పిడి వ్యవహారంపై రాచకొండ పోలీసులకు ఫిర్యాదు రావడంతో వైద్యారోగ్యశాఖ అధికారులు, పోలీసులు సంయుక్తంగా దాడి చేసినప్పుడు డోనర్లు నస్రీన్ ఖాన్, ఫిర్దోస్, కిడ్నీలు పొందిన రోగులు రాజశేఖర్, భరత్‌ప్రభలను గుర్తించారు. వారిని విచారించిన తర్వాత ఈ నెల 23న అలకనంద హాస్పిటల్ ఎండి డాక్టర్ సుమంత్, ఎస్ గోపిని పోలీసులు అరెస్ట్ రిమాండుకు తరలించారు. జనని హాస్పిటల్ ఎండి డాక్టర్ అవినాష్, ప్రదీప్, రమావత్, రవి, రవిందర్, హరీష్, సాయి, సూరజ్ మిశ్రాలను అరెస్ట్ చేశారు. పవన్, లక్ష్మణ్‌తో పాటు మరో నలుగురు పరారీలో ఉన్నారు. వారి నుంచి కారు రూ.6 లక్షల నగదు, చరవాణిలు, ఆపరేషన్ సర్జికల్ మెటీరియల్ కిట్‌లు స్వాధీనం చేసుకున్నారు.

# కిడ్నీ మార్పిడి రాకెట్ వెనుక

# వైజాగ్ గ్యాంగ్



కేసు వివరాలు వెల్లడిస్తున్న రాచకొండ సీపీ సుధీర్‌బాబు

**హైదరాబాద్, వెలుగు:** సరూర్‌నగర్‌లోని అలకనంద ఆస్పత్రి కిడ్నీ రాకెట్ కేసులో 15 మంది సభ్యుల ముఠాలో పోలీసులు 9 మందిని అరెస్టు చేశారు. మరో ఆరుగురు పరారీలో ఉన్నారు. కిడ్నీ మార్పిడీ చేసిన డాక్టర్లు, కిడ్నీ రాకెట్‌లో కీలక పాత్ర పోషించిన పవన్ అనే నిందితుడు సహా.. మరో ఆరుగురి కోసం పోలీసులు గాలిస్తున్నారు. వైజాగ్‌కు చెందిన పవన్, లక్ష్మణ్ అనే కిడ్నీ మార్పిడి గ్యాంగ్ ఈ రాకెట్ వెనుక ఉన్నట్టు గుర్తించారు. ఈ గ్యాంగ్ కోసం నాలుగు బృందాలతో గాలిస్తున్నారు. గత 7 నెలల వ్యవధిలోనే 20కి పైగా కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు చేసి.. రూ.12 కోట్లు వసూలు చేసినట్టు పోలీసులు ఆధారాలు సేకరించారు. కేసు వివరాలను రాచకొండ సీపీ సుధీర్‌బాబు శనివారం మీడియాకు వెల్లడించారు.

- ఒక్కో కిడ్నీకి రూ.60 లక్షలు.. ఇతర రాష్ట్రాల డాక్టర్లతో సర్జరీ
- ఏడు నెలల్లో 20 ఆపరేషన్ల ద్వారా రూ.12 కోట్ల సంపాదన
- 15 మంది సభ్యుల ముఠాలో 9 మంది అరెస్ట్.. పరారీలో ఆరుగురు

**దందా బయటపడిందిలా..**

అలకనంద ఆస్పత్రిలో అక్రమంగా కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ దందా నిర్వహిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య గౌడ్ ఆధ్వర్యంలో సరూర్‌నగర్ పోలీసులు, ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసులు దాడులు నిర్వహించారు. అక్కడ తమిళనాడుకు చెందిన కిడ్నీ డోనర్స్ నస్రీన్ బాను అలియాస్ ఇలియాస్, ఫిర్దోష్.. కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయించుకున్న కర్నాటకకు చెందిన బీఎస్ రాజశేఖర్, బాత్ ప్రభ అలియాస్ కృపాలతను గుర్తించినట్టు సీపీ తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన సిద్ధంశెట్టి అవినాశ్ చైనాలో ఎంబీబీఎస్, పుణెలో డిప్లొమా ఇన్ సర్జరీ పూర్తి చేశాడు. కొద్దిరోజులు పుణెలో ఓ ఆస్పత్రిలో పనిచేసి.. ఆ తర్వాత 2022లో హైదరాబాద్ సైదాబాద్‌లో జనని హాస్పిటల్ ఏర్పాటు చేశాడు. నష్టాలు రావడంతో అమ్మేయాలని అనుకున్నాడు. ఈ క్రమంలో అతనికి వైజాగ్‌కు చెందిన లక్ష్మణ్ అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. కిడ్నీ మార్పిడి వల్ల అధిక లాభాలు వస్తాయని తెలిపాడు. అందుకు తమ వద్ద నెట్‌వర్క్ ఉందని చెప్పాడు.

**తమిళ నాడు, జమ్మూ కాశ్మీర్ నుంచి డాక్టర్లు..**

లక్ష్మణ్ చెప్పిన విధంగా హాస్పిటల్‌లో ఆపరేషన్ థియేటర్‌ను అద్దెకు ఇచ్చేందుకు అవినాశ్ ఒప్పందం చేసుకున్నాడు. ఒక్కో ఆపరేషన్‌కు రూ.2.50 లక్షలు చెల్లించే విధంగా మాట్లాడుకున్నారు. 2023 ఏప్రిల్ నుంచి జూన్ 2024 వరకు జననీ హాస్పిటల్‌లో వైజాగ్‌కు చెందిన లక్ష్మణ్ గ్యాంగ్ అక్కడ అక్రమ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్స్ దందాను నిర్వహించింది. 2024 జూన్‌లో అవినాశ్ జనని ఆస్పత్రిని క్లోజ్ చేశాడు. ఆ తరువాత అలకనంద హాస్పిటల్‌ను ప్రారంభించాడు. నెఫ్రాలజిస్టు పవన్ అక్రమ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ దందా సృష్టికర్తగా పోలీసులు గుర్తించారు. డోనర్, పేషంట్‌ను హైదరాబాద్‌కు తరలించిన తర్వాత.. పవన్ ఆదేశాలతో తమిళనాడుకు చెందిన డాక్టర్ రాజశేఖర్ పెరుమాళ్, జమ్మూ కాశ్మీర్‌కు చెందిన డాక్టర్ షోహిబ్ ను హైదరాబాద్‌కు రప్పిస్తారు. ఆపరేషన్ చేసిన వెంటనే వారు తిరిగి ఫ్లైట్ వెళ్లిపోతారు. పేషంట్ వద్ద మాట్లాడుకున్న రూ.60 లక్షల్లో డోనర్‌కు రూ.5 లక్షలు, డాక్టర్‌కు రూ.10 లక్షలు, ఐదుగురు ఓటీ టీమ్‌కు రూ.30వేలు, థియేటర్ అద్దెకు ఇచ్చిన జననీ ఆసుపత్రి డాక్టర్ అవినాశ్‌కు రూ.2.50 లక్షలు చెల్లించిన తర్వాత మిగిలిన డబ్బును పవన్ గ్యాంగ్ తీసుకుంటోంది. ఇద్దరు ప్రధాన డాక్టర్లు, కీలక సూత్రధారులు పవన్, అభిషేక్, లక్ష్మణ్, శంకర్ ను అరెస్ట్ చేస్తే కిడ్నీ రాకెట్ అక్రమాలు మరిన్ని వెలుగులోకి వస్తాయని సీపీ వెల్లడించారు. ఇప్పటివరకు డాక్టర్ అవినాశ్, డా. సుమంత్, పొన్నుస్వామి ప్రదీప్, సూరజ్ మిశ్రా, రిసెప్షనిస్టు గోపి, రమావత్ రవి, సపావత్ రవీందర్, సపావత్ హరీశ్, పొదిల సాయిలును అరెస్ట్ చేసినట్టు సీపీ తెలిపారు.

ఆంధ్రప్రభ

# సిటీలో కిడ్నీ రాకెట్

- సీపీ సుధీర్ బాబు
- కిడ్నీ రాకెట్ కేసులో మొత్తం 15 మంది నిందితులు ఏడుగురు అరెస్ట్
- ఎనిమిది మంది పరారీలో
- స్థానిక పోలీస్ అధికారులను అభినందించిన సీపీ



సీపీ సమావేశంలో కిడ్నీ మార్పిడి ముఠా



ముఠా నుండి స్వాధీనం చేసుకున్న సర్జికల్ కిట్, నగదు

సరూర్‌నగర్, జనవరి 25 (ఆంధ్రప్రభ) : రంగారెడ్డి జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ యం. గీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు అలకనంద మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో కిడ్నీ మార్పిడి కేసులో సరూర్‌నగర్ పోలీసులు, ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన దాడిలో పట్టుకున్న నిందితులను, వారి వద్ద స్వాధీనం చేసుకున్న ఆపరేషన్ సర్జికల్ మెటీరియల్ కిట్, టాటా పంచ్ కారు, 5 లక్షల నగదు, 10 చరవాణులను రాచకొండ సీపీ పత్రికా సమావేశంలో ప్రదర్శించారు. ఎల్బీనగర్ సిపి క్యాంప్ కార్యాలయంలో సీపీ సుధీర్ బాబు నిర్వహించిన సమావేశంలో కిడ్నీ మార్పిడి కేసులో అరెస్ట్ అయిన వారిలో జనరల్ సర్జన్ డాక్టర్ సిద్ధంశెట్టి అవినాష్, అలకనంద మల్టీ స్పెష్పాలిటీ హాస్పిటల్ ఎండి గుంటుపల్లి సుమంత్ కర్ణాటకకు చెందిన మధ్యవర్తి ప్రదీప్‌లతో పాటు ఆస్పత్రి సిబ్బంది గోపి,రవి, రవీందర్, హరీష్, సాయిలును అరెస్ట్‌చేశారు. పరారీలో ఉన్న కిడ్నీ మార్పిడి చేసే ప్రధాన సర్జన్ తమిళనాడుకు చెందిన డాక్టర్ రాజశేఖర్ పరారీలో ఉన్నాడని, జమ్మూ కాశ్మీర్‌కు చెందిన మరో సర్జన్ డాక్టర్ సోహెబ్ కూడా పరారీలో ఉన్నాడు. కిడ్నీ మార్పిడి ఆర్గనైజర్లు పవన్, పూర్ణ లక్ష్మణ్‌లు పరారీలో ఉన్నారు. మీడియేటర్లు సూరజ్ మిశ్రా, శంకర్లు కూడా పరారీలో ఉన్నారని రాచకొండ సీపీ సుధీర్ బాబు వెల్లడించారు. ఈ పత్రికా సమావేశంలో ఎల్బీనగర్ జోన్ డిసిపి ప్రవీణ్ కువూర్, డీసీపీ ఎస్ఓటీ కే. మురళీధర్, ఎల్బీనగర్ జోన్ అడిషనల్ డిసిపి బి.కోటేశ్వర రావు, అడిషనల్ డిసిపి ఎస్ఓటీ ఎండి షాకీర్ హుస్సేన్, ఎల్బీనగర్ డివిజన్ ఏసీపీ ఏ.కృష్ణయ్య, తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిడ్నీ రాకెట్ కేసును ఛేదించిన సరూర్‌నగర్ సీఐ వి.సైదిరెడ్డి, స్టేషన్ ఎస్ఐలు, బి.కిషన్, కే.మహేందర్, ఎస్.లక్ష్మణ్ టీమ్, ఎస్ఓటీ ఇన్స్పెక్టర్లు భాస్కర్ రెడ్డి, మీర్ ముదస్సర్ అలీ, ప్రతాప్ రెడ్డి, గోవింద్‌లను సీపీ సుధీర్ బాబు అభినందించి, వీరికి త్వరలోనే తగిన రివార్డ్ అందిస్తామని తెలియజేశారు.